

మాట్లాడుతున్న జి శివకుమార్

# కెరియర్ గైడెన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని ధర్మవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. హైదరాబాద్‌లోని గోపాల్స్ అనే సంస్థ సభ్యులు జి శివకుమార్, పాఠశాల హెచ్‌ఎం వి శ్రీనివాసులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా కోర్సు ఎంచుకోవటమే గాక అందులో పూర్తి స్థాయి పరిజ్ఞానం పొందడం ద్వారా మంచి భవిష్యత్తు వైపు జీవితాన్ని మలుచుకోవచ్చని అన్నారు. సేంద్రియ ఎరువులు వాడకుండా పండిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచిన గోవాడ గ్రామానికి చెందిన నరిసెట్టి రమేష్ బాబు వ్యవసాయం గురించి, రాబోయే కాలంలో వచ్చే సమస్యల గురించి వివరించారు. అనంతరం ఇరువురిని పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. పాఠశాలలో ప్రతిభ కనబరిచిన 10వ తరగతి విద్యార్థులు అశోక్ బాబు, వైష్ణవి, విజయ్ కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంఎస్ హెచ్ ప్రసాద్, వందలూరు నారాయణరావు, బండి నాగేశ్వరరావు, సిహెచ్ కృష్ణారావు, కె ఖాదర్ బాషా, నందిరెడ్డి శ్యామల పాల్గొన్నారు.